## విదేశాంగ మంత్రి మయన్మార్ పర్యటన (ఆగష్టు 22, 2016)

ఆగష్టు 18, 2016

విదేశాంగ మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్ ఆగష్టు 22, 2016, న రిపబ్లిక్ ఆఫ్ ద మయన్మార్ ను పర్యటించనున్నారు. మయన్మార్ లో డా ఔంగ్ శాన్ సూ క్యి నేతృత్వం లో నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ నూతన ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత భారత్ మరియు మయన్మార్ ల మధ్య ఇది మొదటి ఉన్నత స్థాయి రాజనైతిక పర్యటన. EAM తో పాటు విదేశాంగ కార్యదర్శి మరియు MEA లోని ఇతర అధికారులు వెళ్తున్నారు.

తన పర్యటనలో, EAM రిపబ్లిక్ ఆఫ్ ద మయన్మార్ రాష్ట్రపతి HE U హ్తిన్ క్యావ్ తో భేటీ అవుతారు మరియు స్టేట్ కౌన్సెల్లోర్ మరియు మయన్మార్ విదేశాంగ మంత్రి, డా ఔంగ్ శాన్ సూ క్యి తో చర్చలు జరుపుతారు. న్యూ ఢిల్లీ లో ఆగష్టు 9, 2016, న జరిగిన విదేశాంగ శాఖ సంప్రదింపుల లో జరిగిన విస్తృత చర్చల తరువాత బంధాలను మరింత బలోపేతం చేస్తూ, రెండు దేశాల మధ్య బలమైన ద్వైపాక్షిక అంశాలు మరియు భారత్ లో త్వరలో జరగనున్న BRICS-BIMSTEC ఔట్రీచ్ సదస్సు ఏర్పాట్ల పై చర్చలు దృష్టి పెట్టనున్నాయి.

వ్యవసాయం, IT, మానవ వనరుల అభివృద్ధి, మౌలిక సదుపాయల అభివృద్ధి, సంస్కృతి వగైరా వంటి అంశాలలో బలమైన అభివృద్ధి సహకార కార్యక్రమంతో, భారత్ మరియు మయన్మార్ లు దగ్గరి బంధాలు కలిగివున్నాయి. నూతన మయన్మార్ ప్రభుత్వం ప్రాముఖ్యత చూపిన రంగాలలో మయన్మార్ తో ఉన్నతస్థాయి భాగస్వామ్యము కలిగివుండాలన్న భారత్ యొక్క నిబద్ధత ను ఈ పర్యటన నిరూపిస్తుంది.

న్యూ ఢిల్లీ

ఆగష్టు 18, 2016